ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం జరిగేనా?

-ఆర్థికశాఖలో ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం డిజైన్ ఫైల్ మాయం

గోషామహల్,ఆగస్టు 30 ప్రభాతవార్త: ఆంగట్లో అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉందన్నా సామెత ఉస్మానియా ఆసుప త్రి నూతన భవనం నిర్మించే విషయంలో అక్షర సత్యంగా మారింది. పెరుగుతున్న రోగులకు అనుగుణంగా ఉస్మానియా ఆసుపత్రిలోని రెండున్నర ఎకరాల ఖాళీ స్థలంలో ఏడు అంతస్థుల భవనం నిర్మాణ పనులకు అడుగుడుగునా పాలకులు,ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల అడ్డకులు సృష్టిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2012 సంవత్సరాల క్రితం జూన్ మాసంలో నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పనులను ప్రారంభించేందుకు గాను ఉస్మానియాఆసుపత్రిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు అప్పట్లో యుద్ధ ప్రతిపాదికన శిలాపకం దిమ్మెను నిర్మించారు.కాని నేటికి 12 సంవత్సరాల కాలం అవుతున్న భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయలేక పోయారు.కాని నిర్మించిన దిమ్మె మాత్రం నిరుపయోగంగా మారింది.నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 200 కోట్ల రూపాయల నిధులతో పనులను చేపట్టేందుకుగాను అంచనాలు తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఆసుపత్రి భవన నిర్మాణం డిజైన్‌తో కూడా పత్రాలను ఆర్థికశాఖకు అందచేశారు.అయితే నూతన ఆసుపత్రి భవన నిర్మాణ డిజైన్‌కు సంబంధించిన డాక్యుమెట్స్‌ను ఆర్థికశాఖ విభాగంలో డిజైన్‌తోపాటు ఫైళ్లను మాయం చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఉస్మానియా ఆసుపత్రిలో నూతన భవనం నిర్మాణం జరిగితే ప్రైవేట్ ఆసుపత్రులకు కొంత ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల సూచనల మేరకు ఆర్థిక శాఖ విభాగంలో ఉన్న కొందరు అధికారులు ఫైల్స్‌తోపాటు డిజైన్ కనిపించడం లేదని తిరిగి మరో నూతన డిజైన్‌ను రూపొందించుకుని తీసుకురావాలని సూచిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారు లు వాపోతున్నారు.ఆసుపత్రి నిర్మాణ పనుల ప్రారంభం ఒక అడుగు ముందుకు ఆరు అడుగులు వెనక్కిఅనే చందంగామారింది. నిజాంలో కాలంలో నిర్మించిన ఉస్మానియా ఆసుపత్రిలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి వచ్చిన పేద రోగులకు వైద్యసేవలను అందిస్తూ ముందుకు సాగుతుంది.తెలంగాణ ముఖ్య మంత్రిగా పది సంవత్సరాల పాటు కొనసాగిన కెసిఆర్ మాత్రం ఏన్నాడు ఆసుపత్రి భవనం నిర్మాణం కోసం పట్టించుకోలేదు.హెరిటేజ్ భవనం సాకు చూపి తరుచుగా అడ్డకులుగా చూపుతున్నారు.నూతన భవన నిర్మాణ పనులను టిఎస్‌హెచ్‌ఎంఐడిసి ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ప్రతి అంతస్థులో సుమారు లక్షయాబై వేల ఎస్ఎఫ్‌టి అడుగుల స్థలం ఉంటుందన్నారు.ఏడు అంతస్థు భవన నిర్మాణం జరిగితే పాతభవనంలో ఉన్న జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ,ఆర్థో,తదితర విభాగాలను తరలించడంతో పాటు ఆపరేషన్ థియేటర్లను తరలించడం జరుగుతుంది.నర్సింగ్ కళాశాలతోపాటు నర్సింగ్ హాస్టల్స్‌కు కూడా ఒక అంతస్థును కేటాయించనున్నట్లు తెలిపారు.వైద్యాశాఖ అధికారులు, ఆర్థిక శాఖ స్పందించి ఆసుపత్రి నిర్మాణ పనులకు పూనుకుంటే భవనం పూర్తి కావడానికి రెండు సంవత్సరాల కాలం అవుతుందని అప్పట్లో ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యంకంటుకుని ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభిస్తే చరిత్రలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పేరు స్థిరంగా ఉంటుంది. (టిఎస్‌హెచ్ ఎంఐడిసి) ఈ భవన నిర్మాణ కమిటిలో వైద్యశాఖ కార్యదర్శి, వైద్య,విద్య సంచాలకులు, ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెండ్,ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులు ఉంటారని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.నిధులు మంజూరైన ఆసుపత్రి భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎ.రేవంతరెడ్డిచేతుల మీదుగా శంఖుస్థాపన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అటువైద్యాధికారులు,ఇటుఇంజనీరింగ్,ఆర్థికశాఖ అధికారులపై ఉంది.తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించి నూతన ఆసుపత్రి భవన ఖాళీస్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి ఆసుపత్రి భవనం నిర్మాణం కోసం నిధులను కేటాయించే విధంగా చూడాల్సిన అవసరం భాద్యత ఎంతైనా ఉంది.కాగా ఉస్మానియా ఆసుపత్రిని ఖాళీ స్థలంలోనే నిర్మించాలని స్థానిక గోషామహల్ పరిసర ప్రాంతాల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

-రిటైర్డ్ ఐఎఎస్,వైద్యవైద్యాకారులతో కమిటి వేయాలి : గోషామహల్ ప్రజలు డిమాండ్

అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో ఉన్న ఉస్మానియా ఆసుపత్రి అన్ని ప్రాంతాల ప్రజలకు వైద్యం కోసం అనువైనదిగా ఉంది.గోషామహల్ పోలీస్‌స్టేడియం స్టేడియం,ఇతరత్రా పోలీసు విభాగాలను తొలగించి ఆసుపత్రి నిర్మించడం మూలంగా గోషామహల్ పరిసర ప్రాంతాల ప్రజలు అనేక అవస్థలకు ఇబ్బందులకు గురికాక తప్పదు.ఈ ప్రాంతంలో రోడ్లు విశాలంగా లేవు.దీనికి తోడు ఫ్లైఓవర్ అమ్మకాలు,ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలు అధికంగా ఉన్నాయి.సాధారణ రోజుల్లోనే ట్రాఫిక్ అవస్థలకు గురవుతున్న వాహనాదారులు,స్థానిక ప్రజలు గోషామహల్‌లో పోలీస్‌స్టేడియంలో ఆసుపత్రి నిర్మిస్తే ప్రజలకు ఇక్కట్లు,ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తప్పవు.పోలీసులు, జిహెచ్ ఎంసి,రోడ్లుఅండ్ బిల్డింగ్,వైద్యశాఖ, ట్రాన్స్‌కో, జలమండలి,అగ్నిమాపక విభాగానికి చెందిన రిటైర్డ్ ఉన్నతాధికారులతో కమిటి వేసి గోషామహల్ పోలీస్‌స్టేడియం,అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో ఉన్న ఉస్మానియా ఆసుపత్రిప్రజలకు అనువుగా ఉంటుందా అనే నివేధికను తీసుకున్న తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే మరింతఉపయోగకరంగా ఉంటుంది.రెండు ప్రాంతాలను సందర్శించి ఉస్మానియా ఆసుపత్రిలో ఖాళీ స్థలం,పోలీస్‌స్టేడియంస్థలాన్ని సందర్శించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఉస్మానియా ఆసుపత్రిలో ట్విన్స్ టవర్స్ భవనం నిర్మాణం జరిగేనా?

ఎనిమిది సంవత్సరాల క్రితం ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఖాళీ స్థలంలో ట్విన్స్‌టవర్స్‌ను నిర్మాణం చేపట్టనున్నట్లు హామి ఇచ్చారు.ఆసుపత్రి భవనం నిర్మాణం కోసం హామి తరువాత నగరంలో రాష్ట్రంలో వివిధ జిల్లాలలో అనేక ప్రాజెక్టులకు శం ఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు జరిగాయి. కాళేశ్వరం,సచివాలయం,అమరవీరుల స్థూపం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తి చేశారు.కాని పేద ప్రజలకు వైద్యం కోసం కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించేందుకుగాను ఇష్టానుసారంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందికాని పేదలకు వైద్యం అందించే ఉస్మానియా ఆసుపత్రిలోని ఖాళీ స్థలంలో మూడున్నర ఏకరాల స్థలంలో భవనం నిర్మాణం చేపట్టకపోవడం గమాన్హార్హం. తెలంగాణ వైద్యుల సంఘం,ఉస్మానియా ఆసుపత్రి పరిరక్షణ కమిటి(జెఎసి) కూడా గతంలోను, ప్రస్తుతం కొత్త భవనం నిర్మించాలని ప్రతి రోజు ఉదయం వేళ్లలో నిరసనలు కొనసాగించిన దాఖాలు ఉన్నాయి.

కార్పొరేట్‌కు ధీటుగా ఉస్మానియా

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గోషాహమల్ స్టేడియంలో పరిశీలస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇతర అధికారులు

హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త: హైదరాబాద్ నగర నడిబొడ్డున నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం కార్పొరేట్‌కి ధీటుగా తెలంగాణకే ఒకరోల్ మోడల్‌గా అన్ని హంగులతో ప్రభుత్వం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ గోషామహాల్ పోలీస్ స్టేడియంను కలెక్టర్ సందర్శించి పలు భవనాలు, ప్రాంతాలు రోడ్లు నాలాను ,స్టేడియం ప్రాంతాన్ని మోటార్ సైకిల్‌పై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. గోషామహాల్ పోలీస్ అకాడమీ స్టేడియంలో గల 31ఎకరాలు 39గుంటల స్థలంతో పాటు గూగుల్‌మ్యాచ్‌ను కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాద్‌కే కాకుండా యావత్ తెలంగాణ జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా నిర్మాణం జరగుతుందని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న పోలీస్ అకాడమీ అలాగే అనుబంధ శాఖలను బహదూర్‌పురా పేట్ల బుర్జ్‌లోని పోలీస్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్ కేంద్రంలో మార్చడం జరుగుతుందన్నారు. అక్కడకూడా పోలీసు శాఖకు అన్నిహంగులతో ట్రైనింగ్ కేంద్రంతోపాటు అనుబంధ కార్యాలకాలకు భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ గోశామహాల్ చుట్టూ ప్రాంతాలను ఆయన బైక్‌పై వెళ్లి అప్రోచ్‌రోడ్లు, నాలాలు, స్టేడియం ,అలాగే చుట్టూ పలు ప్రాంతాలను పరిశీలించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆసుపత్రికి చేరుకునేలా కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి ఆర్డీవో జ్యోతి, పోలీస్ ఏసిపి ఉదయ్ కృష్ణ, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, అసిస్టెంట్ సిటీప్లానర్ సయ్యద్ సైదుద్దీన్, సర్వేయర్లు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ప్రజలందరూ దోమల నిర్మూలన చర్యలు పాటించాలి

- బండ్లగూడ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, ఆగస్టు 30 ప్రభాతవార్త : ప్రజలందరూ దోమల నిర్మూలన చర్యలను పాటించి, దోమ కాటుకు దూరంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం "ఫ్రైడే-డ్రైడే"లో భాగంగా కిస్మత్‌పూర్‌లోని అరుణోదయ కాలనీలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సురేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్‌తో కలిసి దోమల నిర్మూలన కోసం పాటించాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ పాత టైర్లు, కుండలు, డబ్బాలు, పూల తొట్టీలలో నీరు, చెత్త నిలువ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే మనం సంపాదించుకున్న ధనంతో సుఖంగా, సంతోషంగా ఉండగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీ ఆత్మహత్య..

యూసుఫ్‌గూడ, ఆగస్టు 30 ప్రభాతవార్త: రిమాండ్ ఖైదీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రశాంత్ గత రెండు రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో ఎర్రగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు.శుక్రవారం ఉదయం 11 గంటలకు వార్డులో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసుపత్రి సిబ్బంది బోరబండ పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమితనతం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని మృతికి కారణమైన లారీ డ్రైవర్ అరెస్టు

తార్నాక, ఆగస్టు 30 ప్రభాతవార్త: విద్యార్థిని మృతికి కారణమైన లారీ డ్రైవర్‌ను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. సీసీ పుటేజ్ వెలుగులోకి రావడంతో దాని ఆదరంగా లారీ డ్రైవర్ మియారామ్ జట్(40)ను గుర్తించారు. తార్నాక మనుమాన్‌నగర్‌కు చెందిన 6వ తరగతి చదివే విద్యార్థిని కామేశ్వరీ (10) గురువారం తన తల్లి సంతోషితో కలిసి ద్విచక్రవాహనంపై హబ్సిగూడ నుంచి తార్నాకకు వెళ్లుతున్నారు. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో వీరి వాహనాన్ని లారీ డ్రైవర్ మియారామ్ జట్ నిర్లక్ష్యంగా నడిపి డీకొట్టాడు. తీవ్రగాయాలకు గురైన విద్యార్థి కామేశ్వరీ ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గ మధ్యలో మృతి చెందిన సంఘటన తెలిసిందే. విద్యార్థిని మృతికి కారణమైన డ్రైవర్ పారిపోయాడు. సీసీపుటేజీ ఆదారంగా పోలీసులు అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బాగ్‌లింగంపల్లిలో కారు భీభత్సం

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లిలో శుక్రవారం ఓ కారు భీభత్సం సృష్టించింది. దీంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా ప్రజలంతా భయాందోళనలకు గురయ్యారు. ఈ సంఘటలో ఇద్దరు విద్యార్థినులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం స్థానిక ఎంఐజి పార్కు సమీపంలో వేగంగా దూసుకొచ్చిన మారుతి ఆల్టో (నెంబరు ఎపి-28బికె-6941) వల్ల అంబేద్కర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సౌమ్య తలకు గాయాలు కాగా, మరో విద్యార్థిని నాగలక్ష్మి కాలు ఫ్యాక్చర్ అవడంతో వారివురిని సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి అత్యవర చికిత్స కోసం తరలించారు. ఈప్రమాదంతో గాయపడ్డ సౌమ్య పరిస్థితి కొంత ఆందోళనకరంగా ఉన్నట్లు స్థానికులు వివరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో నలుగురు యువకులుండగా అందులో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఇదే ఎంఐజి పార్కు వద్ద పోకిరీలు గంజాయి తీసుకుంటూ, సిగరేట్లు తాగుతూ యువతులను, మహిళలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని స్థానిక కాలనీ వాసులు, ప్రజలు పేర్కొన్నారు. పోలీసులు ఇక్కడున్న పోకిరీల బెడద నుంచి ప్రజలకు విముక్తి కలిగించేలా కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గ్యాంబ్లింగ్ స్థావరంపై బంజారాహిల్స్ పోలీసుల దాడి

పంజగుట్ట, ఆగస్టు 30 ప్రభాతవార్త: గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై బంజారాహిల్స్ పోలీసులు దాడి చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్డునంబర్ 11లోని గౌరీ శంకర్ నగర్ కాలనీకి చెందిన శ్రీనివాసరెడ్డి గత కొంత కాలంఆ జవహర్‌నగర్ చౌరస్తా సమీపంలోని ఓఖాళీ ప్లాట్‌లో ఉన్న గదిని పేకాటకు స్థావరంగా మార్చాడు. కొంతమందిని ఎంపిక చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న కార్యకలాపాలపై విశ్వసనీయమైన సమాచారం మేరకు బంజారాహిల్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. పేకిగ ఆడుతూ ఏడు మంది పట్టుబడ్డారు. వీరి నుంచి నగదు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.వ్యాపారంగా మార్చి పేకాట నడుపుతున్న శ్రీనివాసరెడ్డిని పోలీ సులు అరెస్ట్ చేశారు.

హైదరాబాద్ వార్త

వణికిస్తున్న డెంగ్యూ, చికున్ గున్యా..

-రోగులతో కిటకిటలాడుతున్న ఆస్పత్రులు

-ఉస్మానియా, నీలోఫర్‌లో ఒకే బెడ్‌పై ఇద్దరు..ముగ్గురికి చికిత్స

-103-104 డిగ్రీల జ్వరం.. తగ్గిపోతున్న ప్లేట్‌లెట్లు

-అడుగు తీసి అడుగు వేయలేనంతగా కీళ్లనొప్పులు

-నగర వ్యాప్తంగా టైగర్ దోమల స్వైరవిహారం

-పగటిపూట కుట్టే ఆ దోమలతో వ్యాపిస్తున్న జ్వరాలు

-సొంత వైద్యం వద్దని వైద్యుల హితవు

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త

విపరీతమైన జ్వరం. ఒళ్లనొప్పులు. ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడం.. అడుగు తీసి అడుగు వేయలేనంతగా కీళ్లనొప్పులు!! రాష్ట్రంలో ఈ తరహా లక్షణాలతో ఆస్పత్రులకు వస్తున్నవారి సంఖ్య పెరుగుతోంది. వారికి పరీక్షలు చేయిస్తే.. చాలామందిలో డెంగీ, చికున్‌గున్యా నిర్ధారణ అవుతోంది. వారిలో కొంతమందిని ఆస్పత్రిలో చేర్చుకొని చికిత్స చేయాల్సి వస్తోందని వేద్యులు చెబుతున్నారు. కొద్దిరోజులుగా కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులకు 103-104 డిగ్రీల జ్వరంతో వస్తున్న ఔటోపేషెంట్లలో.. 90శాతం కేసులు డెంగీ, చికున్‌గున్యావే అయి ఉంటున్నాయని వారు వెల్లడిస్తున్నారు. వారిలోనూ డెంగ్యూ బాధితులే ఎక్కువగా ఉంటున్నారని.. మూడోవంతు కేసులు చికున్‌గున్యావి ఉంటున్నాయని వైద్యులు వివరించారు. అలాగే.. నిత్యం ఓపీకి వస్తునవారిలో కనీసం ఐదోవంతూ ఆస్పత్రిలో చేరాల్సిన పరిస్థితి ఉంటోందని తెలిఎపారు. ఫీవర్ ఆస్పత్రిలో రోజూ వెయ్యి మందికి పైగా ఓపీ కేసులు వస్తుండగా, అందులో 50 నుంచి 70 మంది దాకా డెంగ్యూ లక్షణాలు ఉన్నవారేనని సమాచారం. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ ఆస్పత్రిలో కూడా చాలా మంది డెంగ్యూ లక్షణాలతో వస్తున్నట్లు తెలుస్తోంది.ఉస్మానియా, నిలోఫర్ ఆస్పత్రుల్లో బెడ్స్ సరిపోక ఒకే బెడ్‌పై ఇద్దరు, ముగ్గురు రోగులకు చికిత్స నిర్వహిస్తున్నారు. మరోవైపు ఇటీవల వైద్యులు బదిలీపై వెళ్లడంతో వారి స్థానంలో వైద్యులను భర్తీచేయకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

డెంగీ, చికున్‌గున్యా వ్యాపికి ఎడెస్ ఈజిప్టె అనే దోమ ముఖ్య కారణం. కానీ..దేశంలో దాని తర్వాత ఆ రెండు జ్వరాల వ్యాప్తికి ప్రధాన కారణమవుతున్న మరో రకం దోమ ఎడెస్ ఆల్బోఫిక్టస్ అలియాస్ టైగర్ దోమ. ఇప్పుడు ఈ దోమలు నగర వ్యాప్తంగా స్వైరవిహారం చేస్తున్నాయి. ఈ దోమలపై పుల మాదిరిగా చారికలు ఉండడంతో వీటికి ఆ పేరు వచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుండడంతో దీన్ని అర్బన్ మస్కిటోగా కూడా పిలుస్తారని వైద్యులు తెలిపారు. డెంగ్యూ రోగిని కుట్టిన టైగర్ దోమ ఆ తర్వాత ఆరోగ్యవంతమైన వ్యక్తిని కుడితే అతనికి కూడా డెంగీ వచ్చే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట నిద్రపోయేటప్పుడు దోమల కుడతాయనే భయంతో తెరలు, కాయిల్స్, దోమలు కుట్టకుండా ఒంటిపై రాసుకునే లేపనాలను వాడుతాం. కానీ ఈ టైగర్ దోమలు పగటిపూట కుడతాయని చీకటిపడ్డాక వీటి జాడ ఉండదని వైద్యులు చెబుతున్నారు.

టైగర్ దోమలు ఇంటి పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయి. మురుగు నీరు ఉండే చోట తన స్థావరాన్ని ఏర్పాటు చేసుకుంటుంది. ఉదాహరణకు ఎయిర్ కూలర్‌లో నిల్వ ఉండే నీటిలో, ఫ్లవర్ వాజులు, ఆక్వేరియం, పగిలిన సీసాలు, కుండ

పెంకుల్లో, వర్షపునీరు పడి నిలిచే చోట, మూతలు లేని ట్యాంకుల్లో నివాసం ఏర్పరచుకుని అక్కడే గుడ్డు పెడుతూ తన సంతతిని పెంచుకుంటుంది. ఈ దోమలు రద్దీ ప్రాంతాల్లో ఎక్కువగా సంచరించడం వల్ల చాలా మంది డెంగీ, చికున్‌గున్యా వంటివాటిబారిన పడుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. కాబట్టి పగటిపూట కుట్టే ఈ దోమల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టుపక్కల ఎక్కడా నిల్వ నీరు, మురుగు నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఇటీవలికాలంలో చాలామంది 103-104 జ్వరం, నీళ్ల విరేచనాలు, ఒళ్లు కీళ్ల నొప్పుల వంటి లక్షణాలతో అస్పత్రికి వస్తున్నారు. అది సాధారణ వైరల్ ఫీవర్ అయితే రెండు, మూడు రోజుల్లో తగ్గిపోతుంది. కానీ చాలా మంది జ్వరం రాగానే డెంగీ, చికున్‌గున్యా పరీక్షలు చేయించుకుంటున్నారు. కానీ.. అలా వెంటనే టెస్టులు చేయించుకోవడం వల్ల ఉపయోగం లేదు. జ్వరం వచ్చిన ఐదు రోజులకు శరీరంలో యాంటీబాడీస్ తయారవుతాయి. అప్పుడు పరీక్ష చేయిస్తే ఒకవేళ ఆ యాంటిబాడీస్ ఉంటే పాజిటివ్ వస్తుంది. ముందే పరీక్ష చేయిస్తే నెగిటివ్ వస్తుంది. దీంతో డెంగ్యూ లేదని భావించి నర్లక్ష్యంగా ఉంటారు. అదిసరికాదు అలాగే.. లక్షణాలు కనిపించిన అయిదు రోజుల వరకు యాంటిబయాటిక్ మందులు ఇవ్వకూడదు. లక్షణాలను బట్టి పారాసెటమాల్, ఫ్లూయిడ్స్ వంటివి ఇవ్వాలి. ఐదురోజుల తర్వాత టెస్ట్ చేయించి అది ఏ జ్వరమో నిర్ధారించుకోవాలి. డెంగీ వస్తే 6వ రోజుల నుంచి ప్లేట్‌లెట్స్ తగ్గడం మొదలవుతుంది. ప్లేటెలెట్స్ సంఖ్య 20 నుంచి 30వేల లోపునకు పడిపోతే అదనంగా ఇవ్వాల్సి ఉంటుంది.

-డాక్టర్ ధనుంజయ

గాజులరామారం కాల్పుల ఘటనలో 14మంది అరెస్టు

-రియల్ ఎస్టేట్ డాన్‌గా మారేయత్నంలో నరేశ్

సమావేశంలో కేసు వివరాలు తెలుపుతున్న డిసిపి కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, ఆగస్టు30 ప్రభాతవార్త

గాజుల రామారం బార్‌వద్ద కాల్పుల కలకలంను పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. దుండిగల్, సంగారెడ్డి పరధిలలో తుపాకీతో బెదిరించిన ఓ యువకుడు దుర్వసనాలకు లోనై తక్కువ కాలంలోనే పోలీసులకు చిక్కాడు. బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిసిపి కోటిరెడ్డి తెలిసిన ప్రకారం ...ఆగస్టు27న గాజులరామారం ఎల్ఎన్ బార్‌అండ్ రెస్టారెంట్ వద్ద పెట్రోల్ దొంగతనంలో బార్ క్యాషియర్‌కు పూర్ణిమ, నరేశ్, అజయ్‌చంద్ర లమధ్య ఘర్షన చోటుచేసుకుంది. దీనితో పూర్ణిమ తనకు పరిచయమున్న నరేశ్‌కు ఫోన్‌చేసింది. దీనితో నరేశ్ తన అనుచరుడైన శివను తీసుకుని బెలెనోకారులో మరో నలుగురు వ్యక్తులతో కలిసి గాజులరామారం ఎల్ఎన్ బార్‌వద్దకు వచ్చి బార్ నిర్వాహకులతో ఘర్షన పడ్డారు. నరేశ్ తనవద్దవున్న పిస్తోల్‌తో రెండురౌండ్లు కాల్పులు జరిపిపారిపోయారు. వెంటనే బార్ నిర్వాహకులు 100కి ఫోన్‌చేయడం తద్వారా జీడిమెట్ల పోలీసులకు సమాచారం రావడంతో వెంటనే జీడిమెట్ల పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ ప్రారంభించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే నరేశ్ అనేయువకుడు దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో పిస్తోల్‌తో బెదిరించినట్లు నాలుగు కేసులు నమోదయ్యాయి. అలాగే సంగారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిదిలో ఒకకేసు నమోదు అయ్యింది. తనకు రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో పరిచయమైన అమిత్ అనేవ్యక్తితో పరిచయం ఏర్పడింది. అమిత్‌ద్వారా బిహార్‌వెళ్లిన నరేశ్ అక్కడ ఒక దేశీ పిస్తోల్ తోపాటు 100 బుల్లెట్లు కొనుగోలుచేశాడు. వాటిలో భాగంగా గాజులరామారం ఎల్ఎన్ బార్‌వద్ద రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. తుపాకీ ఉపయోగించడంలో శిక్షణ తీసుకునే సమయంలో బిహార్‌లోనూ, ఔటర్‌రింగ్‌రోడ్డుపైన మరికొన్ని బుల్లెట్లు ఉపయోగించాడు. రియల్‌ఎస్టేట్ సెటిల్‌మెట్లలో భాగంగా నరేశ్ పూర్ణిమ, శివ, సోగెల్, శ్యామ్‌సన్, నరేందర్, ఉజ్వల్, సమీర్, బుగ్గిప్ప, జగ్గు, అర్రల్‌లు తోడయ్యారు. వీరికి మరికొందరు తోడవటంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో రాణించాలనే ఉద్దేశంతో దేశీతుపాకీ, బుల్లెట్లను కొనుగోలుచేసినట్లు మేడ్చెల్ డిపిపి కోటిరెడ్డితెలిపారు. వీరి వద్ద నుండి మూడు బెలెనో, స్కోడా, స్కార్‌కార్లను, 87 బుల్లెట్లు, ఒక ద్విచక్ర వాహనంతో పాటు మొత్తం 15మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. నరేశ్ పూర్తిచరిత్రపై విచారణచేసి మరిన్ని కేసులు నమోదుచేయడంతో పాటు నేరస్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రశ్నేలేదని డిసిపి కోటిరెడ్డి వివరించారు.

గణేష్ ఉత్సవాల నేపథ్యంలో రహదారి పనులను పరిశీలన

రహదారి పనులు పరిశీలిస్తున్న చార్మినార్ జోనల్ కమీషనర్, మహేశ్వరం డిసిపి, బడంగ్‌పేట్ మేయర్

సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: త్వరలో ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగర శివార్లలోని సుప్రసిద్ధ బాలాపూర్ గణేషుడు నిమజ్జనార్థం బయలు దేరే ప్రాంతాల్లో జరుగుతున్న రహదారుల మరమ్మతు పనులను శుక్రవారం జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమీషనర్ వెంకన్న, మహేశ్వరం డివిజన్ డిసిపి సునీతారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, జల్‌పల్లి మున్సిపల్ కమీషనర్ వాణిరెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ మేరకు బాలాపూర్ సమీపంలోని బాలాపూర్ గార్డెన్ నుండి గుర్రం చెరువు వరకు జరుగుతున్న సిసి రోడ్డు పనులను వారు పర్యవేక్షించారు. అనంతరం మేయర్ పారిజాత నాదర్‌గుల్, అల్మాస్‌గూడ చెరువులను మున్సిపల్ కమీషనర్ రఘు, మీర్‌పేట్, బాలాపూర్, ఆదిభట్ల ఇన్స్పెక్టర్లు, పలువురు కార్పొరేటర్లతో కలిసి పరిశీలించి నిమజ్జన ఏర్పాట్లపై చర్చించారు.

సాంస్కృతిక అభిమాని న్యాయమూర్తి మధుసూదన్

న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్‌ను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: సామాజిక, సాంస్కృతికరంగాలలో బూర్గుల మధుసూదన్ విశేషంగా పాలుపంచుకుంటూ తన అభిమానం ఆయా రంగాల్లో చూపుతున్నారని ప్రముఖ సాంస్కృతిక సంస్థల నిర్వాహకులు ప్రశంసించారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో చంద్రతేజాలయ మ్యూజిక్ అకాడమి అధినేత, సినీ నేపథ్య గాయకులు చంద్రతేజ ఆధ్వర్యంలో సీల్‌వెల్ కార్పొరేషన్ సమర్పణలో 'ప్రియతమా..నన్ను పలుకరించు ప్రణమయా..సినీ సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్, కిన్నెర సాంస్కృతిక సంస్థ అధినేత మద్దాళి రఘురామ్ హాజరై విశ్రాంత న్యాయ మూర్తి బూర్గుల మధుసూదన్‌ను ఘనంగా సత్కరించి అభినందించి ప్రసంగించారు. ప్రత్యేక అతిథిగా ఆరాధన కల్చరల్ అసొసియేషన్ అధ్యక్షుడు లోకం కృష్ణయ్య, యువకళావాహిణి అధినేత లంక లక్ష్మినారాయణ, కనకదుర్గ నృత్యవిభావరి డైరెక్టర్ నిర్మల ప్రభాకర్, నిర్వాహక సంస్థ కార్యదర్శి సునీలా రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రతేజ స్వరసారథ్యంలో మధురమంజుల గాత్ర శ్రీదేవి, గాయనీగాయకులకు శ్రీదేవి, రమాప్రభ, రాధారాణి, నర్మద, మధురవాణి బృందం అద్భుతంగా గానం చేశారు.

రాగరాగిణి సోదరీమణులు సాంస్కృతికరంగ ప్రత్యేకతలు

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: రాగరాగిణి సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహకులు రమణకుమారి, సుబ్బలక్ష్మి సోదరీమణులు సాంస్కృతికరంగలో ప్రత్యేక గుర్తింపు కలవారని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ప్రశంసించారు. వారు ఉత్తమ నాణ్యమైన కార్యక్రమాలు సమర్థతతో నిర్వహిస్తారని తెలిపారు. శుక్రవారం రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'సినీ గీత కదంబం' కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ కుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ వంశీ రామరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా సినీగీత కదంబం ఎం.వి.రమణకుమారి స్వరసారథ్యంలో గాయనీగాయకులు ఎంఆర్.శశిరేఖ, మల్లాది ఉష, ఎంవి.సుబ్రహ్మణ్యం, జి.దినకర్‌రావు, పి.కమలాకర్‌రావు, సుబ్బిరెడ్డి, ప్రభుకుమార్, రామ్మూర్తి తదితరులు ఘంటసాల, సుశీల, జానకీ చిత్రాలలోని పాటలను అద్భుతంగాపాడారు. నాటి సుశీలపాటలు రమణకుమారి హృద్యంగా పాడగలరని అభినందించారు.

విద్యార్థినికి నివాళులర్పించిన డిప్యూటీ మేయర్

తార్నాక, ఆగస్టు 30 ప్రభాతవార్త: హబ్సిగూడ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థిని కామేశ్వరికి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. తార్నాకలోని వారి నివాసానికి వెళ్లిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి విద్యార్థి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరమార్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. పాప కుటుంభ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నట్లు వారు చెప్పారు. నాయకులు కృష్ణగౌడ్, అర్జున్ తధితరులు పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదు చేయించాలి

మాట్లాడుతున్న అధికార ప్రతినిధి శారధ మల్లేష్

మెట్టుగూడ, ఆగస్టు 30 ప్రభాతవార్త: మెట్టుగూడ డివిజన్‌లో శుక్రవారం బిజెపి కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్థసారధి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శారధ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ సభ్యత్వ నమోదును అధిక సంఖ్యలో చేపట్టాలని కోరారు. పార్టీబలోపేతానికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యత్వ కన్వీనర్ హరి, జాయింట్ కన్వీనర్ ఎస్.మహేష్, రాజేష్ నాయర్, శ్రీధర్ రావు, ప్రశాంత్, రాజేష్ ముదిరాజ్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, కుమార్, ఆదర్శ్, రవీందర్, సరోజ, నరేష్, మాదిగ విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 సిలబస్‌పై ఉచిత అవగాహన సదస్సులు

చిక్కడపల్లి, ఆగస్టు 30ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1, గ్రూప్-2 పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు సిలబస్‌పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఎఎస్ అకాడమీ చైర్మన్ పి.కృష్ణప్రదీప్ వివరించారు. సెప్టెంబరు 2,3 తేదీలలో ఈ సదస్సులను చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించబోతున్నామని, ఇతర వివరాలకు 9133517733 సంప్రదించవచ్చన్నారు. సిలబస్‌పై కీలకమైన తెలంగాణ ఉద్యమం, చరిత్ర, సంస్కృతి, సాహిత్యం తదితర అంశాలపై నిపుణులతో సదస్సులుంటాయని, ప్రధాన వక్తగా తెలంగాణ జనసమితి, ఎమ్మెల్సీ ఎం. కోదండరామ్ హాజరవుతారన్నారు.

సనాతన ధర్మ పరిరక్షణకు పాటు పడతాం

- నూతన కమిటీ చైర్మన్ పీసరి వినయ్‌రెడ్డి

నార్సింగి, ఆగస్టు 30 ప్రభాతవార్త : సనాతన ధర్మ పరిరక్షణకు అహర్నిషలు పాటు పడుతామని శ్రీ తుల్జా భవాని రేణుక ఎల్లమ్మ దేవాలయం నూతన కమిటీ చైర్మన్ పీసరి వినయ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపికైన నూతన కమిటీ చైర్మన్ వినయ్‌రెడ్డి, వైస్ చైర్మన్ బనావత్ రాములు నాయక్, కార్యదర్శి కందాడ బాబురావ్, సహాయ కార్యదర్శి రాజేందర్, కోశాధికారి రామ్‌రెడ్డిలు దేవాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. వీరికి పాత కమిటీ ప్రతినిధులంతా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్‌రెడ్డి మాట్లాడుతూ లోకంలోని సకల ప్రాణుల మేలును కోరేది సనాతన ధర్మం ఒక్కటేనని తెలిపారు. ఋషులు, మహర్షులు వందల ఏళ్ల పాటు తపస్సులు చేసి మనకు సంస్కృతి, సాంప్రదాయం, ఆచారాలు, పర్వదినాలను చేయాలని తెలిపారని, వేల ఏళ్ల నుంచి మనం చేస్తూ వస్తున్న ప్రతీ పర్వదినం వెనుకాల ఆరోగ్య రహస్యం, ప్రకృతి పరిరక్షణ వంటి అతరార్థాలు దాగి ఉన్నాయన్నారు. చెట్టు, పుట్ట, రాయి, రప్ప ఇలా అన్నింటిని మొక్కడం వెనుక ప్రకృతిని ఆరాధించాలని, ప్రకృతిని ధ్వంసం చేయకూడదనే సంకేతం ఉందన్నారు. ఈ సృష్టిలోని 84.లక్షల జీవరాశులలో ఒక్క మనిషి తప్ప, ఇతర అన్ని రకాల ప్రాణులు ప్రకృతి సిద్ధంగా జీవనం సాగిస్తున్నాయని

తుల్జా భవాని రేణుక ఎల్లమ్మ ఆలయ నూతన కమిటీ ప్రతినిధులు ప్రమాణ స్వీకరం చేస్తున్న దృశ్యం

వివరించారు. ప్రకృతిని కాపాడుకుంటే మనం పది కాలాల పాటు మనుగడ సాగిస్తామని, ప్రకృతిని విధ్వంసం చేస్తే ప్రకోపాలను, అతివృష్టి, అనావృష్టి, వరదలు, కరువులు, భూతాపం, నీటి కరువు వంటివి చవి చూస్తామని స్పష్టం చేశారు. మనమంతా సనాతన ధర్మంను ఆచరిస్తూ, మన బిడ్డల చేత ఆచరింప చేయాలసి, మన ధర్మంను పాటిస్తూనే పరమత సహనంను కలిగి ఉందామని పిలుపునిచ్చారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి అందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాత, కొత్త కమిటీల ప్రతినిధులు, భక్తజనులు పాల్గొన్నారు.

నోటీసుల గురించి ప్రభుత్వంతో మాట్లాడతా -మేయర్ గద్వాల విజయలక్ష్మి

ఓల్డ్‌బోయిన్‌పల్లి హరిజన బస్తీ వాసులతో మాట్లాడుతున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి.

బేగంపేట ఆగస్టు 30,ప్రభాతవార్త : ఓల్డ్ బోయిన్ పల్లి హరిజన బస్తీ వాసుల నోటీసుల గురించి ప్రభుత్వంతో మాట్లాడుతానని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి స్థానికులకు హామీ ఇచ్చారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జనం, ఏర్పాట్ల పరిశీలన కోసం మేయర్ విజయలక్ష్మి శుక్రవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేట బోయిన్ చెరువును అధికారులతో కల్సి సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మిని కల్సిన స్థానికులు అధికారులు తమకు నోటీసులు ఇచ్చారని, తమకు న్యాయం చేయాలంటూ మేయర్‌కి మొరపెట్టుకున్నారు. నగర మేయర్ గా ప్రజల ఇబ్బందులు తనకు తెల్సని, మీ సమస్యను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసికెళతానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ హరిజన బస్తీ వాసులకు తాను తన వంతుగా అండగా ఉంటానని చెప్పారు. పేదల ఇళ్ల రక్షణ కోసం అవసరమైతే హైడ్రాతో పోరాటం చేస్తానని వారికి తెలియజేసారు. అవసరమైతే రాత్రి కూడా బస్తీలోనే నిద్రిస్తానని, ప్రజలు ఎవరూ ఆందోళణ చెందవద్దంటూ వారికి సూచించారు.

గాంధీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ శుక్రవారం డివిజన్‌లోని టిఆర్‌టి, జవహర్‌నగర్ పరిసర ప్రాంతాలలో సీవరేజ్ సమస్యలను పరిష్కరించేందుకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్‌లతో కలిసి విస్తృతంగా పాదయాత్ర నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జవహర్‌నగర్, టిఆర్టీ బస్తీ దవాఖానా పరిసరప్రాంతాలలో పర్యటించి డ్రైనేజ్ ఓవర్‌ఫ్లో, దుర్వాస, దోమల వృద్ధి వద్ద అనారోగ్యాలకు ప్రజలకు గురవుతున్నారని ఫిర్యాదు చేశారు. రోడ్లపై మాన్‌హోళ్ళలో మురికినీరు ఎక్కడ స్థంభించిపోకుండా, అందులోని మట్టిని తొలగించాలని అధికారులకు సూచించారు. డివిజన్ వ్యాప్తంగా సీవరేజ్ ఓవర్‌ఫ్లోఉన్నప్రాంతాలలో అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, రోడ్లు, బస్తీలు, కాలనీలలో, డ్రైనేజ్ ఓవర్‌ఫ్లో పోకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నా సాయిచంద్, సీనియర్ బిజెపినేతలు శ్రీకాంత్, సురేశ్, నవీన్‌కుమార్, దోనేటి సత్యం, సాయికుమార్, ఆనంద్‌రావు, శివకుమార్, స్థానికులు కృష్ణ, ప్రకాశ్, మనోజ్, సీవరేజ్ సూపర్‌వైజర్లు, సిబ్బంది శంకర్, మల్లేష్, జగన్ పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధిత పిల్లలకు న్యూట్రిషన్ ఆహారం అందజేత -భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్

హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త: ఉమెన్స్ కమ్యూనిటీ నిర్వహిస్తున్న చేయూత (డబ్ల్యూసిబిఓ)ఆర్గనైజేషన్ సంరక్షణలో ఉన్న 65మంది హెచ్ఐవి సోకిన పిల్లలకు భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఒక నెలకు సరిపడే లక్షల 50వేల రూపాయల న్యూట్రిషియన్ ఫుడ్ అందజేశారు. ఈమేరకు శుక్రవారం ఖైరతాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో భారత్ కిసాన్ ఫౌండేషన్ చైర్మన్ కుమారస్వామి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తామని అన్నారు. హెచ్ఐవి భారిన పడిన పిల్లలకు నాణ్యమైన పోషక విలువలతో కూడిన న్యూట్రిషియన్ ఆహారం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు అనాథ ఆశ్రమాలు , వృద్ధాశ్రమాలలో తమ ఫౌండేషన్ ద్వారా చేయూతనందిస్తున్నామన్నారు. అలాగే ఈమధ్య ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయం కు చెందిన వయోవృద్ధులు, పిల్లల ఆశ్రమానికి పండ్లు, నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశామని అలాగే వారి రేకుల షెడ్డు నిర్మాణానికి 50వేలు సహకారం అందించామన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన చెన్నూరు దగ్గర అర్జున గుట్ట గ్రామంలో తమవంతు సహాయంగా గ్రామస్తులకు టార్పలిన్ కవర్లు అందించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు డిజిటలైజేషన్ విద్యను అందించే ఆలోచన ఉందని అన్ని జిల్లాల్లో గ్రామీణప్రాంతాలపై ఎన్జీవో సంస్థలతోపాటు కలిసి పనిచేసి అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో చైరనమన్ భరత్, కమ్మర చంద్రమౌళి, ఛీఫ్ అడ్వైజర్లు కాసాల నరసింహరాజు, కప్పి యాదగిరి, సభ్యులు కమ్మర సౌమ్య, దివ్య, చేయూత డైరెక్టర్ లక్ష్మీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 21నుంచి మిస్టర్ అండ్ మిసెస్ హైదరాబాద్ పోటీలు

ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త: మార్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21నుంచి నగరంలో మిస్టర్ అండ్ మిసెస్ హైదరాబాద్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ దినేశ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సంప్రదాయ చేనేత వృత్తిదారులను ప్రోత్సహించేందుకు ఈపోటీలనుకు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు, యువతులందరూ భారతీయ సంస్కృతికి ,సంప్రదాయబద్ధమైన వస్త్రాలను ధరించి ర్యాంప్ వాక్‌లో పాల్గొంటారని తెలిపారు. మిస్, మిసెస్ హైదరాబాద్ ,జూనియర్ మిస్, మిస్టర్ అండ్ మిసెస్ ,గార్జియస్ మామ్‌టుబేబి (6నుంచి 8నెలల గర్భవతులు)విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నామన్నాని ,తెలంగాణ ఏపీ,కర్నాటక ,తమిళనాడు ,కేరళా రాష్ట్రాల నుంచి 1500మంది పాల్గొంటారన్నారు. 21నుంచి ఐదురోజులుపాటు ఆడిషన్స్ జరుగుతాయని ,ఎంపికైన వారికి ఫైనల్ పోటీలు ఉంటాయన్నారు. ఈపోటీల్లో 10నుంచి 50ఏళ్లు వయస్సులోపు ఉన్నవారు పాల్గొనవచ్చునని తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌తో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసమావేశంలో మల్యాద్రి, ఫౌండేషన్ కన్వీనర్ అమల, ఆర్గనైజర్ జి.స్వప్న, పిట్‌నెస్ ట్రైనర్ అనుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం -బేగంపేట టిటిఐ ఎసిపి శంకరరాజు

బేగంపేట ఎయిర్‌టెల్ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న బేగంపేట టిటిఐ ఎసిపి శంకరరాజు

బేగంపేట ఆగస్టు 30,ప్రభాతవార్త హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని,పీలియన్ రైడర్ కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. శుక్రవారం బేగంపేట ఎయిర్‌టెల్ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలు మరియూ నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కొత్త కోట శ్రీనివాసరెడ్డి,ట్రాఫిక్ అడిషినల్ సీపీ విశ్వప్రసాద్ ల ఆదేశాల మేరకు స్టాండెడ్ టవర్స్‌లో ఎయిర్ టెల్ ఉద్యోగులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ జి.శంకరరాజు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం బేగంపేట ప్లై ఓవర్ మీద హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న పీలియన్ రైడర్ మరణించిన సంఘటన మర్చిపోకముందే,తార్నాకలో మరో వ్యక్తి హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ మరణించిన విషయాన్ని గుర్తు చేసారు. అందుకే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఏసీపీ పిలుపు నిచ్చారు. హెల్మెట్ వస్తువు కాదని,మన ప్రాణాలు కాపాడే ఆయుధమని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,రాంగ్‌రూట్ డ్రైవింగ్,మొబైల్ రైడింగ్,త్రిబుల్ రైడింగ్ చేయరాదని ఏసీపీ వారికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 100మంది ఉద్యోగులు ఎయిర్ టెల్ ఎంపీ గోపాల్ మిట్టల్,ఉద్యోగులు శివంభార్గవ ,వాగీశ, గీత,సంతోష్‌కుమార్,అబ్దుల్ మాజీద్,పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నాచారం, ఆగస్టు 30 ప్రభాతవార్త: త్రైత సిద్ధాంత ప్రభోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో శ్రీకృష్టభగవానుడి ఊరేగింపు కార్యాక్రమంలో కన్నుకల పండువగా నిర్వహించారు. ఈ నెల 26 కృష్ణాష్టమి రోజు నుంచి నరసింహనగర్ కమ్యూనిటీ హాల్లో కృష్ణుడిని ఏర్పాటు చేసి నిత్యం ప్రత్యేక పూజలతో పాటు భగవద్గీత శ్లోక పారాయణం చేయడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం పురవీదుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పోరేటర్ ప్రభుదాస్, రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొని పల్లకి మోశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ కమిటీ అధ్యక్షుడు ఎంవీ. నరసింహ్మారావు, రమాదేవి, భూలక్ష్మి, దీపారాణి, దేవిశ్రీ, నవనీత, శోభారాణి, అనురాధ, దివ్యశ్రీ, ప్రణతి, ప్రమిద, రాజేశ్వరి, కృష్ణవేణి, లక్ష్మి, ఊర్మిళ, హరిక, స్వప్న, సరిత, మాధవాచార్యులు, శ్రీరాములు, విజయ్‌కుమార్, మురలి, నరసింహ్మ, గిరి,కుమార్, శ్రీనివాస్, ప్రణయ్, వర్ధన్, కురుమూర్తి, కృష్ణ, అజయ్ పాల్గొన్నారు.

తెలుగుభాషా సంస్కృతి సంప్రదాయాల్ని భావితరాలకు అందించాలి

నాంపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త : తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు పద్యకావ్యాలను ఆవిష్కరించుకోవడం ఎంతో ద్విగుణీకృత శోభను చేకూర్చిందన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి తెలుగుభాషా, సంస్కృతులు, సంప్రదాయాల్ని భావితరాలకు అందించాల్సిన అవసరం, బాధ్యత నేటితరంపై ఉందన్నారు. శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషానిలయంలో నవ్యసాహితీ సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన సాహిత్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి. రమణాచారి ప్రముఖ సాహితీవేత్త డా. మాచిరాజు బ్రహ్మానందరావు రచించిన వింటూ ఉంటే చెపుతూ ఉంటా పద్యమౌక్తికాలు 5వ భాగం, ప్రముఖ సాహితీవేత్త డా. ఆచార్య ఫణీంద్ర రచించిన శ్రీసీతారామ కథోత్సాహ తారావళి పద్యకృతిలను సభాధ్యక్షుడు డా. ఓలేటి పార్వతీశం, విశిష్ట అతిథులు జి.వ సుందర, తాళ్ళపల్లి మురళీధర్‌గౌడ్, డా. సంగనభట్ల నరసయ్య, సంస్థ ఉపాధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మిమానస తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. కొన్ని నీతులు, సూక్తులు, లోకంపోకలతో పాటు మహితోక్తులను అందించిన వింటూ ఉంటే చెపుతూ ఉంటా పద్యకావ్యాన్ని తెలుగువారంతా తప్పక చదివితీరాల

గ్రంథాలను ఆవిష్కరిస్తున్న రమణాచారి, ఓలేటి, విజయకుమార్, వసుంధర తదితర అతిథులు

న్నారు. అలాగే సంపూర్ణ రామాయణాన్ని 27 పద్యాలలో పండిత పామర జనరంజకంగా అందించిన డా. ఆచార్య ఫణీంద్ర అద్భుత పాండిత్యాన్ని ప్రశంసించారు. అనంతరం డా. సంగనభట్ల నరసయ్య వింటూ ఉంటే చెపుతూ ఉంటా గ్రంథాన్ని; మరుమాముల దత్తాత్రేయశర్మ శ్రీ సీతారామ కథోత్సాహ తారావళి పద్యకృతిని పరిచయంచేసి గ్రంథాల విశేషాలను సవివరపరిచారు. చివరిగా సంస్థ పక్షాన డా. కె.వి.రమణాచారి చేతులమీదుగా గ్రంథ రచయితలను ఘనంగా సత్కరించారు.

విఎన్ఆర్ విజెఐఈటిలో కొత్త విద్యార్థుల ఇన్‌డక్షన్ కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న సురేశ్‌బాబు

నిజాంపేట్, ఆగస్ట్ 30, ప్రభాతవార్త విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల 30వ బ్యాచ్ విద్యార్తులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విజ్ఞానజ్యోతి సంస్థ అధ్యక్షులు దగ్గుబాటి సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానజ్యోతి సంస్థ, కళాశాల విద్యార్థులు పరస్పరం సహకరించుకుంటే తమతమ కలలను సాధించటం సాధ్యమని అన్నారు. ఈ వయసులో పెంపొందే స్నేహాలే కేవలం వినోదానికి కాక కలిసికట్టుగా పనిచేసి ఎన్నో విజయాలు సాధించటానికి ఉపయోగపడతాయని గుర్తు చేశారు. విజ్ఞానజ్యోతి ప్రధాన కార్యదర్శి జె.ఎస్.రావు మాట్లాడుతూ విజ్ఞానజ్యోతి ఈ సంవత్సరం మొదలుపెట్టిన జూనియర్ కళాశాల వలన భవిష్యత్తులో విద్యార్థులు ఎల్‌కెజి నుంచి పిహెచ్‌డి దాకా విజ్ఞానజ్యోతి సంస్థ విద్యాసంస్థల్లోనే చదివే అవకాశముందన్నారు. త్వరలో విఎన్ఆర్ విజెఐఈటి విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందనుందని, అందుకు తగిన వనరులు సిద్ధమవుతున్నాయని వివరించారు. సంస్థ ఉపాధ్యక్షులు కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తమ పెద్దల విద్యను విలువైన ఆస్తిగా సమాజానికి అందించాలనే తపనతో విజ్ఞానజ్యోతి సంస్థను స్థాపించగా ఆ మార్గంలోనే తామంతా నేటికి ప్రయాణిస్తున్నామని గుర్తుచేశారు. విఎన్ఆర్ విజెఐఈటి సంచాలకులు డా.చెన్నకేశవరావు 30వ బ్యాచ్ విద్యార్థులను తమ కళాశాలకు స్వాగతిస్తూ ప్రభావంతమైన విద్యను అందించే విధంగా విఎన్ఆర్ విజెఐఈటి కాలానుగుణంగా అభివృద్ధి చెందుతుండటం వల్లనే తమ కళాశాల పేరెన్నికగలిగి ఉందని స్పష్టం చేశారు. అంకుర సంస్థల స్థాపనకు విద్యార్థులకు రూ. 5లక్షల దాకా పెట్టుబడిని అందిస్తున్నామని, విదేశీ విశ్వవిద్యాలయాలతో కూడా ఒప్పందాలను చేసుకుంటున్నామని వివరించారు. డీన్ అకడెమిక్స్ డా.కె.అనురాధ మాట్లాడుతూ విద్యా సంస్థ నిబంధనలు వివరిస్తూ కళాశాలలోని అధ్యాపకులు ప్రత్యక్షానుభవంతో నేర్చుకునే విద్యకి పెద్దపీట వేస్తారని, తద్వారా తగిన మార్గదర్శకులై విద్యార్థులను మెరుగైన పౌరులుగా మలచగలరని తెలిపారు. అనంతరం ప్రస్తుత విద్యార్థులు 30వ బ్యాచ్ విద్యార్థులను సాదరంగా స్వాగతించారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

కార్వాన్ -13 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.శశిరేఖకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

మెహిదీపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి నియోజకవర్గ నాయకులు, ఎలక్షన్ అఫైర్ కమిటీ సభ్యులు జెన్న సుధాకర్ జీహెచ్ఎంసీ కార్వాన్ - 13 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.శశిరేఖను సర్కిల్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లంగర్‌హౌర్ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీలలో రాత్రి వేళల్లో వీధిదీపాలు వెలగకపోవడంతో అందకారమయంగా మారుతున్నాయని, రాత్రి సమయాల్లో బయటకు వెల్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయని వివరించారు. స్థానిక అధికారులకు వీదిదీపాలపై విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.అదే విదంగా గణేష్, దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతుండడంతో మండపాల వద్ద,అంతర్గత రహదారుల్లో క్యాష్ పీట్లకు మరమ్మత్తులు చేయాలని కోరారు.వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ శశిరేఖ లంగర్‌హౌస్ డివిజన్‌లో నెలకొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందిని తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి : తలసాని

సిఎం.ఆర్.ఎఫ్.చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: మెరుగైన వైద్యం కోసం సిఎం.ఆర్.ఎఫ్. నుంచి వచ్చే పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో సిఎం.ఆర్.ఎఫ్. నుంచి మంజూరైన 28 మంది లబ్ధిదారులకు 10.11 లక్షల రూపాయల చెక్కులను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణాలతో సరైన వైద్యం చేయించుకోలేక ఎంతో మంది రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కురుల హేమలత, టీ.మహేశ్వరీ, కొలను లక్ష్మి, మాజీ కార్పోరేటర్లు అత్తేల్లి మల్లికార్జున్ గౌడ్, శేషుకుమారి, బిఆర్ఎస్ నాయకులు బాలరెడ్డి, వెంకటేషన్, హన్మంత్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : టి.ఎన్.

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్ తెలిపారు. కంటోన్మెంట్ బాలంరాయి మైసమ్మ దేవాల యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అశోక్, ప్రతినిధులు నర్సమ్మ, నారాయణ, శ్రీకాంత్, యా దమ్మ, శ్రీనివాస్, వెంకట్‌రావ్, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని మరింత పటిష్టం చేయాలి : సారంగపాణి

సమావేశంలో ప్రసంగిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక, మేకల సారంగపాని తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: గ్రేటర్‌లో బిజెపిని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా పనిచేయా లని బిజెపి సికింద్రాబాద్ మహంకాలి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాని, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మోండాలోని మహవీర్ జైన్ భవన్‌లో నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్ర మానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడి చేపట్టిన సంక్షేమ పథకాలు పాలన విధానాన్ని, ప్రజలకు వివరించి బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు. సనత్ నగర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయ కులు చిన్న వీరయ్య, గోనె సత్య నారాయణ, రామక్రిష్ణ, సుభాష్, సర్వేశ్, హరి ప్రసాద్, మహిళా నాయకురాళ్లు ప్రియాంక, మాధవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రసంశ పత్రాలు అందజేత

యూసుఫ్‌గూడ, ఆగష్టు 30, ప్రభాతవార్త : నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం చదువులోనే కాక సహ పాఠ్య కార్యక్రమాలైన వ్యాయామ విద్య, నైతిక విద్య, సాంకేతిక విద్య, సాంస్కృతిక విద్య, యోగాభ్యాసాలలో కూడా ముందంజ వేస్తున్నారని బ్రహ్మం టాలెంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యారాలు లిల్లి ఎల్జిబేత్ అన్నారు. మానసికంగా శారిరకంగా విద్యార్థులు చదువుపై ఇంకా శ్రద్ధ వహించడానికి యోగాసనాలు ఎంతో ముఖ్యమైనవని దీనిని దృష్టిలో ఉంచుకుని వెంగళరావు నగర్‌లోని బ్రహ్మం టాలెంట్ హైస్కూల్ విద్యార్థులకు యోగా విద్యలో శిక్షణ ఇవ్వడమే కాకుండా వివిధ పోటీ కార్యక్రమాలలో కూడా పాల్గొనే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఇటీవల స్వామి వివేకానంద స్కూల్ ఆఫ్ యోగా అసోసియేషన్ వారిచే(తెలంగాణ యోగా అసోసియేషన్) స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ యోగాసన స్పోర్ట్ చాంపియన్ షిప్-24, జిల్లా స్థాయి పోటీలలో బ్రహ్మం స్కూల్ విద్యార్థులు 10, 12 వయసు గల విద్యార్థులు మొదటి బహుమతి జియా గాం ధీ బంగారు పతకం, 14,16 వయసు గల విద్యార్థులలో జి.సు నయన రెండో బహుమతి రజత పతకం, 10,12 వయస్సు గల విద్యార్థులలో నోహిత 3వ బహుమతి కాంస్య పతకం, అక్షిత 4వ బహుమతులను వివిధ యోగాసానాల ద్వారా గెలుపొందారు. రాష్ట్ర స్థాయి యోగాసనాల పోటీలకు ఎంపిక అవ్వడం ఎంతో గర్వ కారణమని పేర్కొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : పెద్దాల

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని తెలంగాణ ఉద్యమ కారుడుపెద్దాల నర్సింహ్మ తెలిపారు. 5వ వార్డు మహాత్మ గాంధీ నగర్‌కు చెందిన అనంతమ్మ, రామలింగప్ప, నాగమణి, నర్సమ్మ, మల్లమ్మలు కంటి చూపు సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమ కారు డు పెద్దల నర్సింహ్మ ఎం.ఎస్. రెడ్డి కంటి ఆసుపత్రి వైద్యనిపుణులతో సంప్రదింపులు జరిపి వారికి ఉచితంగా కంటి అపరేషన్లు చేయించారు. అందుకు సహకరించిన పెద్దాలకు, ఆసుపత్రి వైద్యులకు అభినందనలు తెలిపారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మేయర్

మూసాపేట్, ఆగస్ట్ 30, ప్రభాతవార్త

వినాయక నవరాత్రులు సమీపిస్తుండగా అస్మత్‌పేటలోని చెరువుతో పాటు పరికచెరువు, ఐడిఎల్ చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, జోనల్ కమీషనర్ అపూర్వ్ చౌహాన్‌లు అన్ని విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ మరో వారంరోజుల్లో వినాయక చవితి వేడుకలు ప్రారంభమవుతుండగా పండుగ మరుసటి రోజు నుంచే వినాయక నిమజ్జనం సందడి నెలకొంటుందని, దీంతో నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చెరువుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వినాయ చవితి పండగను పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే తాను కూడా నగరంలోని ఏడు డివిజన్‌లలో చెరువులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మూసాపేట డిప్యూటీ కమీషనర్ రమేష్, కూకట్‌పల్లి సీఐ ముత్త, బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష పాల్గొన్నారు.

కూకట్‌పల్లి జోన్‌లో..

పేట్ బషీరాబాద్, ఆగస్ట్ 30, ప్రభాతవార్త : వినాయక ఉత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి జోన్‌లో పలు చెరువులు బేబీ పాండ్ల వద్ద ఏర్పాట్లను, పలు అభివృద్ధి పనులను శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ పరిశీలించారు. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్‌లోని వెన్నెలగడ్డ, కట్టమైసమ్మ, చెరువులు బేబీ పాండ్స్ వద్ద నిమజ్జన ఏర్పాటన్లను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని, వారంలోగా పనులన్నీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువు నుండి తొలగించిన గుర్రపు డెక్క ప్లోటింగ్ మెటీరియల్‌ను తరలించకపోవడంతో అధికారులపై రాంకీపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నిమజ్జనంలో పాల్గొనన్న సిబ్బందికి అవగాహన కల్పించాలని కోరారు.

అధికారులతో మాట్లాడుతున్న మేయర్ గద్వాల విజయలక్ష్మీ

అల్వాల్‌లో మేయర్ పర్యటన..

అల్వాల్, ఆగస్టు 30 ప్రభాతవార్త: గణేష్ పండుగ ప్రారంభమైన రోజుకు నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేయాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె అల్వాల్ కొత్త చెరువుతో పాటుగా ఓల్డ్ అల్వాల్‌లోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లను పరిశీలించారు. కొత్త చెరువు వద్ద నిమజ్జనం సందర్భంగా చేసే ఏర్పాట్లుకు సంబంధించి అధికారులు నుంచి సమాచారం సేకరించారు. కొలను శుభ్రత, విద్యుత్, వైద్యం, పోలీసు బందోబస్తు, ట్రాఫిక్, మంచినీటి వసతి తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ నాథ్ కూకట్‌పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ్ చౌహాన్, సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్, ఎస్ఇ చిన్నారెడ్డి, డిఇ ప్రశాంతి, ఎఇ రవళి నేతలు సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి,శ్రీశైలం,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించండి -బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్

నిజాంపేట్ ఆగస్ట్ 30, ప్రభాతవార్త : హిందూ పండగలలో వినాయ నవరాత్రి ఉత్సవాలకు ఒక ప్రముఖమైన స్థానం ఉందని, స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఆంగ్లేయులపైన పోరాడడానికి వ్యూహ ప్రతివ్యూహాలు రచించడానికి అందరూ ఒకచోట కలవడానికి ఉపయోగపడే విధంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకొని గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేవారని నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి పెద్దవారు అందరూ కూడా పాల్గొనే రానున్న వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటుగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల వద్ద గణేసన విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన లైటింగ్, క్రేన్లు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా నిమజ్జన గాట్ల వద్ద శానిటేషన్ సిబ్బందితో పాటుగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారిచే లైటింగ్, నిమజ్జనానికి వచ్చే సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా పార్కింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు.ప్రజలు కూడా పర్యావరణ సమతు ల్యాన్ని కాపాడే మట్టి విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేసు కోవాలని మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీస్ శాఖ వారికి సంహకరించాలని కోరారు.

గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి : ప్రొ.లక్ష్మీనారాయణ

ధర్నాచౌక్, ఆగస్ట్ 30, ప్రభాతవార్త: గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో గురుకులాల సమస్య పరిష్కారం మరియు పెండింగ్‌లో ఉన్న రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పేద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేయటం జరిగిందని గుర్తు చేశారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందిస్తున్న గురుకుల పాఠశాలలో కనీసం మౌళిక వసతులు కల్పించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పినప్పటికీ, అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినప్పటికీ గత ప్రభుత్వం అవలంభించిన విద్యా వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, ముత్యాల రవీందర్, పిడిఎస్‌యూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గురుకులాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్, విషజ్వరాల బారిన పడి మరణాలకు గురవుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి విచారణ జరపకుండా, సమీక్షించుకోకుండా, పాఠశాలలో కనీస వసతులు కల్పించకుండా కాలయాపన చేయటం దారుణమన్నారు. గురుకుల పాఠశాలలో మరుగుదొడ్లు, నాణ్యమైన భోజనం వంటి మౌళిక వసతులు కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కొత్తగా తీసుకువచ్చిన సమయపాలన మార్పుతో విద్యార్థులు తమ వ్యక్తిగత పనులను చేసుకోవటానికి సమయం సరిపోక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే సమయపాలనను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, అదే విధంగా గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిడిఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భువనగిరి మధు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు ఇటీవల గురుకుల పాఠశాలలో చనిపోయిన విద్యార్థులకు నివాళులర్పిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు డి.ప్రణయ్, మంద నవీన్, నరసింహారెడ్డి, మామిడాల మహేష్, తీగల శ్యాం మాదారపు నాగరాజు, మామిడాల ప్రవీణ్, సందీప్, యశ్వంత్, ఝాన్సీ, మహేష్, రాజు పాల్గొన్నారు.

ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ

దళిత మహిళపై మాజీ పోలీసు అధికారి దౌర్జన్యం

-సిఎం స్పందించాలని ధర్నా చేసిన దళిత మహిళ

నార్సింగి, ఆగస్టు 30 ప్రభాతవార్త : మణికొండలోని శ్రీలక్ష్మీ నగర్‌లో మాజీ పోలీసు అధికారి ఓ దళిత మహిళపై దౌర్జన్యం చేశారు. ఆమె నిర్వహిస్తున్న సేవియర్ కేర్ ఆసుపత్రి, కీర్తన టెలివిజన్ సంస్థలలో ఉన్న ఫర్నీచర్‌ను ధ్వంసం చేశాడని, ఈ విషంపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని ఆ మహిళ ధర్నా నిర్వహించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ కేసు కూడా పెట్టడం జరిగింది. వివరాలలోకి వెళితే... శాంతి అనే మహిళ మణికొండ శ్రీలక్ష్మీనగర్‌లో సేవియర్ కేర్ ఆసుపత్రి, కీర్తన టెలివిజన్ సంస్థలను గత మూడేళ్ల నుంచి నిర్వహిస్తున్నది. ఈ సంస్థలను ఎలాగైనా లాక్కోవలన్న దుర్బుద్ధితో ఉదయ్ భాస్కర్, ప్రమీల రెడ్డిలు తరుచూ శాంతితో గొడవ పడడం, బెదిరించడం చేస్తున్నారు. ఈ క్రమంలోనే శాంతికి చెందిన రెండు కార్యాలయాలలోని ఫర్నీచర్‌ను ఉదయ్ భాస్కర్‌రెడ్డి ధ్వంసం చేశారని, నేను మాజీ పోలీసు అధికారినని, నన్ను ఎవరూ ఏమీ చేయలేరని, ఆఫీసులకు తాళాలు వేసుకొని, ఇక్కడికి వస్తే చంపేస్తానని కులం పేరుతో దూషించారని బాధితురాలు శాంతి కన్నీరుమున్నీరయ్యింది. తనకు జీవనోపాధిగా ఉన్న ఆసుపత్రి, మీడియా సంస్థలను తిరిగి తెరిపించాలని ఆమె కోరుతుంది.

ఆసుపత్రి ఫర్నీచర్‌ను ధ్వంసం చేసిన మాజీ పోలీసు అధికారి దంపతులపై చర్యలు తీసుకొని న్యాయం

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

నిట్ నం.19/EE-Div-29/SBZ/GHMC/2024-25, తేది: 29.08.2024. పని పేరు: GHMC, SBZ, సికింద్రాబాద్, డివిజన్-29, వార్డ్ నం.143, తార్నాకలో అర్కనగర్ వద్ద అంతర్గత సందులు మరియు అర్కనగర్ కమ్యూనిటీహాల్ నుండి పటేల్ కలప డిపో వరకు CC రోడ్ వేయుట. అంచనా మొత్తం/ECV: లక్షలలో 31.80, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీ, సమయం: 31.08.2024న సా.4.00 గం. నుండి 03.09.2024న సా.4.00 గం.కు. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: EE, డివిజన్-29, GHMC, సికింద్రాబాద్ సెల్ నం: 9963550657. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, సికింద్రాబాద్, GHMC
DiPR.No.3451-PP/CL/Advt/1/2024-25, తేది: 30.08.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం.08/SE/SLPZ/GHMC/2024-25 తేది: 30.08.2024
పనిపేరు: GHMC, SLPZ, సర్కిల్-20లో రోడ్ వెడల్పు. అంచనా మొత్తం/ECV: (రూ.లక్షలలో): 270.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 31.08.2024 మ.1.00గం. 09.09.2024 మ.1.30గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: SE, SLPZ, GHMC, సెల్ నెం: 7331186858. మెయిల్: sew.ghmc@gmail.com.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి జోన్, GHMC.
DIPR.No.3489-PP/CL/Advt/1/2024-25 తేదీ: 30.08.2024

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT; AT: MALKAJGIRI
I.A. No. 520 OF 2021
IN
O.S. NO. 326 OF 2019
Between:
Ramesh ... Petitioner/Defendant
AND
Chokka Puram Ravindhar ... Respondent/Plaintiff
To,
Chokka Puram Ravindhar, S/o. Chokka Puram Pedda Agaiah, R/o. H.No.2-11/A, Rampally Dayara, Keesara Mandal, Medchal-Malkajgiri District.
Whereas the above named Petitioner/Defendant had filed an application to this court. The above case is posted to 06.09.2024. You are hereby summoned to appear either in person or through your advocate duly instructed on the 06.09.2024 at 10-30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the petition will be heard and determined ex-parte.
(BY ORDER OF THE HON'BLE COURT)
(K. YADAGIRI RAO)
-Advocate,
207 & 208 Aditya Towers, Vinayaka Nagar, Neredmet, Secunderabad.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.S.No. 644 OF 2024
Between:
1) Smt.Padmavathi Vadlamudi, W/o.Late Vadlamudi Kanaka Durga Prasad, R/o.H.No.6-1-103/7, Abhinava Nagar, Padmarao Nagar, Secunderabad, T.S.
2) Smt.Vadlamudi Alivelu Manga Thayaru, W/o. Late Vadlamudi Kanaka Durga Prasad,
3) Vadlamudi Moulika, D/o.Late Kanaka Durga Prasad Vadlamudi
4) Vadlamudi Joshni, D/o.Late V.Kanaka Durga Prasad,
5) Vadlamudi Dhanush, S/o.Late V.Kanaka Durga Prasad, No. 2 to 5 are R/o.H.No.12-5-54, Vijayapuri Colony, Tarnaka, Secunderabad. ...Plaintiffs
AND
1) The Tahasildar/Mandal Revenue Officer, Tukaramgate, Secunderabad.
2) All Concerned ...Defendants
To,
All Concerned ...Defendant No.2
This is to inform that the above named Plaintiffs have filed suit for Declaration for declaring them as legal heirs of LATE.VADLAMUDI KANAKA DURGA PRASAD, the case is posted on 13-09-2024. If anybody having any objections, they are hereby directed to appear before the above mentioned court on the above said date at 10.30.A.M. either in person or through an Advocate, if failed to appear before the court, the matter will be decided as per law.
// By the Order of the Court //
Sd/- A. RAMESH, M.BUCHIBABU, Advocates, Malkajgiri, Secunderabad.
Mobile No.9700525885

PUBLIC NOTICE
The general public do here by informing that my client RUCHI RAJESH SHAH W/o. VARUN AGARWAL R/o. Villa No. 4 Sri Aditya Royal Palm, Opp. Azaan International school, Shaikpet, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500 008. Intending to change her name from RUCHI RAJESH SHAH W/o. VARUN AGARWAL to RUCHI AGGARWAL W/o. VARUN AGARWAL as such the general public do here by informing that anyone have any objections for changing the name of my client shall contact the undersigned within 7 days from the date of this publication, thereafter no claims / objections shall be entertained in any manner.
Sd/- A. VENKATA CHARY
Advocate
H.No.49-416/5/C, Padmanagar, Phase-II, Chintal, Hyderabad-500054
Cell : 9848115695.

IN THE COURT OF THE XI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S. No. 402 OF 2024
Between:
1. Master. Uduthalapally Nihal Goud, S/o. Late. Sri. U. Srinivas Goud,
2. Smt. U. Kavya, W/o. Late. U. Srinivas Goud,
3. Sri. U. Sadanand Goud S/o. Late. U. Narayana Goud, Smt. U. Manga W/o. Sri U. Sadanand Goud, ...Plaintiffs
And
1. The Commissioner, Greater Hyderabad Municipal Corporation, Tank Bund, Hyderabad.
2. All Concerned ...Defendants
To
All Concerned (Defendant No.2)
Please take notice that the above case i.e. O.S. No.402 of 2024 is filed for Declaration of Legal Heirs of Late. Sri. Uduthalapally Srinivas Goud in favour of Plaintiffs and the said matter stands posted on 14/10/2024 for the appearance of All concerned. Now All concerned are hereby required to be present either in person or through Advocate at 10:30 AM on 14/10/2024 before the Hon'ble Court failing which the matter will be proceeded as per law.
//BY THE ORDER OF COURT//
AN Srinivas (T.S.600/1998)
Kamal K Bohra (T.S.621/1998)
Ananth Srikant (T.S.776/2002)
ADVOCATES
Advait Legal Associates
13-6-434/A/33/2, 3rd Floor, Above DBS Bank, Opp to Pillar No.83, Attapur, Maruthi Nagar, Hyderabad-500008.
Phone: 9347436524/99085 16688

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR AT ERRAGADDA, HYDERABAD (SOUTH) ARBITRATION CLAIM PETITION NO. 271 OF 2024
M/S RAO BROTHER'S CHIT FUND PRIVATE LIMITED, khairathabad Branch, Hyderabad. ... Disputant
Vs.
Mr. Badeti Sita Ram Babu & OTHERS ...Opponents
To
1. Mr. Badeti Sita Ram Babu, S/o B.Appa Rao, R/o Plot No.11, Sy.No.65/P, Gandam Guda, Near Sun City, Bandlaguda, Hyderabad-500086.
2. Mr. Tatapudi Sunil Kumar, S/o T.V.V.Prasad Rao, R/o H.No.2-97, Flat.No.102, Sesha Sai Apts, Near Sha Electronics, Vani Nagar, Malkajgiri,Hyderabad-500047.
3. Mr. Jampana ramesh Babu, S/o J.Laxmana Rao, R/o H.No.1-9-312/3/4/G,Flat.No.106,Rohit Towers, Near Red Cross Blood Bank,Vidhya Nagar, Hyderabad-500044.
4. Mr. Anagandula Sadanandam, S/o A.Rajaiah, R/o Plot.No.25 to 28, 3rd Floor,S.S.olony,Near Bramaramba Mallikarjuna Theatre, Vasanth Nagar, Miyapur, Hyderabad-500049.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 95,403/- And the same is posted to date : 24-09-2024 for your appearance before the office of deputy registrar of chits/arbitrator, Hyderabad (South) 8-3-166/5/2, 2nd Floor, Naveen Estate, Adj to Bata Show Room, Erragadda, Hyderabad, at 3.00 pm if you fail to attend the office of deputy registrar of chit, Arbitrator on that day the case will be heard and decided exparte.
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
P.S.N. PADMA (Advocate)
317 to 320, MODEL HOUSE, PANJAGUTTA, HYDERABAD-82.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR AT ERRAGADDA, HYDERABAD (SOUTH) ARBITRATION CLAIM PETITION NO. 272 OF 2024
M/S RAO BROTHER'S CHIT FUND PRIVATE LIMITED, khairathabad Branch, Hyderabad. ... Disputant
Vs.
Mr. Badeti Sita Ram Babu & OTHERS ...Opponents
To
1. Mr. Badeti Sita Ram Babu, S/o B.Appa Rao, R/o Plot No.11, Sy.No.65/P, Gandam Guda, Near Sun City, Bandlaguda, Hyderabad-500086.
2. Mr. Gaddampalli Ranjith Kumar, S/o G.Hanmanth Reddy, R/o Plot.No.285, Road.No.12, Thirumala Nagar, almasguda, Hyderabad-500040.
3. Mr. Javini Govardhan Reddy, S/o J.Malla Reddy, R/o H.No. 3-9-10, Central Bank Colony, Road no.10,L.B.Nagar, Hyderabad-500074.
4. Mr. Dundigal Raju, S/o D.Pochaiah, Fl.No.103,Donbosco School, Near Kali mandir, Bandlaguda, Hyderabad-500086.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 66,958/- And the same is posted to date : 24-09-2024 for your appearance before the office of deputy registrar of chits/arbitrator, Hyderabad (South) 8-3-166/5/2, 2nd Floor, Naveen Estate, Adj to Bata Show Room, Erragadda, Hyderabad, at 3.00 pm if you fail to attend the office of deputy registrar of chit, Arbitrator on that day the case will be heard and decided exparte.
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
P.S.N. PADMA (Advocate)
317 to 320, MODEL HOUSE, PANJAGUTTA, HYDERABAD-82.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR AT ERRAGADDA, HYDERABAD (S

అక్రమ కూల్చివేతలు ఆపండి

బాధితులు రుక్మారెడ్డి బృందం

కుషాయిగూడ, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

రాత్రికి రాత్రే చేపట్టిన అక్రమ కూల్చివేతలు శోచనీయమని వారితుల న్యాయం చేయాలని భారీత బృందం రుక్మారెడ్డి పేర్కొన్నారు. అను ఇంధన సంస్థ (ఎన్ఎఫ్సి) స్థాపన కోసం 1966లో 587.26 ఎకరాల భూమి కోసం సెక్షన్ 4(1)కింద ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.గెజిట్ నెంబర్ 310 తేదీ 17 నవంబర్ 1966,సెక్షన్ నెంబర్ 06 గెజిట్ 328 తేదీ 09 డిసెంబర్ 1996 సంవత్సరంలో ప్రకటించారు.అవార్డు కంటే ముందే ప్రభుత్వం తమ వద్ద నిధులు లేవని కొంచెం భూమిని భూ సేకరణ నుంచి ఉపసంహరించుకోమని కోరడంతో సర్వే నెంబర్లు 215 నుంచి 219,222,223/15,227,228,229 లలో 108.11 ఎకరాల భూమిని తొలగించి అవార్డు నెంబర్ ఈ/577/1966 తేదీ 29 సెప్టెంబర్ 1969 పై సర్వే నెంబర్లను ఉపసంహరించుకుని అవార్డును పాస్ చేసింది.ఎన్ ఎఫ్ సి కోసం 479.09 అవార్డును పాస్ చేసి భూ యజమానులకు పరిహారం చెల్లించింది. ఇండస్ట్రీస్,కామర్స్ 22 మే 1972లో మెమో నెంబర్ 703/ ఎఫ్ 11/72-1 ప్రకారము108.11 భూమిని ఉపసంహరించుకుంది.ఈ వివరాలను గెజిట్ నెంబర్ 139 తేదీ 22 మే 1972లో పొందుపరిచారు.1969-70 మధ్యకాలంలో

పహానిలో పట్టాదారుల పేర్లను తొలగించకుండా కాస్తు కాలంలో ఈసీఐఎల్ అని పేర్కొన్నారు.1971-72 మధ్యకాలంలో కాస్తు కాలంలో ఈసీఐఎల్ ను తొలగించి పట్టాదారులకు స్వాధీనం చేసి వారి పేర్లు చేర్చారు.మొలుగు వారసులు పార్టిషన్ కోసం దావా వేసి తేదీ 29 ఏప్రిల్ 1988 న పంపకాలు చేసుకొని కోర్టు నుంచి 295/84 ప్రకారం ఆర్డర్ పొందారు.వారి వారి పంపకాల ప్రకారం ప్లాట్లు చేసి భూములను అమ్ముకున్నారు.పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ నెంబర్130 ఆఫ్ 2014 లో ప్రదీప్ కుమార్ అనే ప్రైవేటు వ్యక్తి హైకోర్టులో రిట్టు వేశారు.కోర్టు సెలవు దినాలైనప్పటికీ రిట్టు వేసిన వెంటనే అదే రోజు హైకోర్టులో జడ్జిమెంట్ ఇచ్చారు.8 వారాల్లో పొజిషన్ తీసుకోవాలని కలెక్టర్కు ఆర్డర్ చేశారు.రివ్యూ పిటిషన్ నెంబర్ 257 ఆఫ్ 2014 న ఫీల్ నెంబర్ 130 ఆఫ్ 2014 మొలుగు మహిపాల్ రెడ్డి అండ్ అదర్స్ హైకోర్టు లో దావా వేశారు.మొలుగు భారతి,నరేందర్ రెడ్డి,రాములు,ఇందు,శ్రీరాములు అండ్ అదర్స్ సివిల్ అప్పీల్ 8751-8752, 8753-8754, 8754-8755, 8755-8756, 8756-8757,8757-8758 ప్రకారం సుప్రీంకోర్టులో దావా వేశారు.హైకోర్టు ఇచ్చిన రెండు జడ్జిమెంట్లను సుప్రీంకోర్టు కొట్టి వేసింది.108.11 ఎకరాల భూమి విషయమై 2014 వరకు అన్ని శాఖలు ఉపసంహరించుకున్నాయి.తేదీ 30 మార్చ్ 1995 లో డాక్యుమెంట్ నెంబర్లు 2649/95,2650/95 ప్రకారం ప్లాట్ నెంబర్లు 124 నుంచి 130 వరకు1628 గజాల స్థలాన్ని మొలుగు భారతి కొనుగోలు చేసి ఇంటి నెంబరు,ప్రాపర్టీ టాక్స్,కరెంట్ బిల్లు,ఎల్ ఆర్ ఎస్ కూడా చెల్లించాము. గత ఏడు సంవత్సరాలుగా అక్కడ నివాసం ఉంటున్నారు.ఇట్టి భూమి ప్రభుత్వానికి కాదని తమకు చెందిన స్థలమేనని గతంలో జిల్లా కలెక్టర్,ఆర్డీవో, కాప్రా తాసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లి రికార్డులను సైతం సమర్పించాము.వీటినేమీ పరిశీలించకుండా కాప్రా తాసిల్దార్ సుచరిత ఏకపక్షంగా వ్యవహరించి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారుజామున నాలుగు గంటలకు సమయంలో ఆయా ఇండ్లలో నిద్రపోతున్న కుటుంబాలను లేపి సెల్ఫోన్లను దౌర్జన్యంగా లాక్కొని సామాన్లను బయటపడేసి రెండు గంటల పాటు కూల్చివేతలు చేపట్టారు.పట్టా భూముల్లో అక్రమంగా కూల్చివేతల చేపట్టిన తహసిల్దార్ పై చర్యలు తీసుకుని తమకు తగిన న్యాయం చేయగలరని విన్నపించుకుంటున్నాము.

కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన

నేరేడ్మెట్, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

వినాయక్ నగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ క్యానము రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం వినాయక్‌నగర్ డివిజన్‌లోని వినాయక నగర్ రోడ్ నెంబర్ 22లో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. 22 లక్షల వ్యయంతో చేపట్టిన మొదటి అంతస్తు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ కాలనీవాసులు శశి, బలరాజ్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, సాయి, సురేష్ శ్రీకాంత్, గోపాల్, జగదీశ్‌చారి, శివ బాల తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి : పాల్కం శ్రీనివాస్

మలక్‌పేట, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

ఆగస్టు 30,ప్రభాతవార్త: జలమండలిలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రెటరీ పోల్కం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలమండలిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని పేర్కొన్నారు. గతంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్యువల్ మెయింటెనెన్స్ సెక్షన్ టెండర్ విధానాన్ని తక్షణమే పొడిగించకుండా కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొనసాగిన పాత విధానాన్ని కొనసాగించాలన్నారు. జలమండలిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులు క్రీడలలో రాణించాలి : చైర్మన్ ముత్తినేని వీరయ్య

మలక్‌పేట, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

దివ్యాంగ విద్యార్థులు, యువకులు క్రీడలలో రాణించాలని వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. జాతీయ స్పోర్ట్స్‌డేని పురస్కరించుకొని డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టాలెంట్ క్రికెట్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి పారా క్రికెటర్లతో కలిసి క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యంగ విద్యార్థులు, యువకులు ఆటలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రం తరపున, దేశం తరపున, ప్రపంచ స్థాయిలో క్రీడలలో రాణించి రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేయాలన్నారు .పారాస్పోర్ట్స్ కి తాను గౌరవ అధ్యక్షుడిగా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. క్రీడాకారులను ఉత్తమ నైపుణ్యం గల ఆటగాళ్లుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటామన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ అగర్వాల్ చైర్మన్ ముత్తినేని వీరయ్యకు జెర్సీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ చంద్రబాన్ గిరి, హెడ్ కోచ్ పటేల్, పారా స్పోర్ట్స్ జనరల్ సెక్రెటరీ గాడిపల్లి ప్రశాంత్, దివ్యాంగ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్ తహసీల్దార్‌గా సుదర్శన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

అబ్దుల్లాపూర్మెట్ తహసిల్దారుగా బి సుదర్శన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. చేవెళ్లే ఆర్డిఓ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహించిన సుదర్శన్ రెడ్డి బదిలీల్లో భాగంగా అబ్దుల్లా పూర్మెట్‌కు తహసీల్దార్‌గా వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన శంషాబాద్ మండ లానికి తహసిల్దార్‌గా వెళ్లారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ భూములను కాపాడుతానన్నారు. ప్రజలు రెవిన్యూ సమస్యలపై నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి

ఎల్బీనగర్, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

నాగోల్ డివిజన్ పరిధిలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను నాయకులు శాలువాతో సత్కరించారు. కాలనీ అభివృద్ధిపై దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు దప్పు రాజు, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దప్పు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు వేణు, జనరల్ సెక్రటరీ అనిల్, దప్పు సాయికిరణ్, పిల్లాయిపల్లి నరసింహ, మైనం రాజేశ్వర్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీఆంజనేయస్వామి ముఖద్వారం ప్రారంభోత్సవం

చైతన్యపురి, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

చైతన్యపురి సాయినగర్‌లోని శ్రీఆంజనేయ సహిత శివాలయం ముఖ ద్వారాన్ని కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొనసాగాలని, భక్తులకు మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సెక్రటరీ సిద్దేశ్వర్, కోశాధికారి అంజయ్య, రాంగోపాల్, వినోద్ యాదవ్, రుద్రారపు శంకర్, భాగ్యశ్రీ, రాంమోహన్, రవీందర్ రెడ్డి, వేణు చారీ, రమణ, శ్రీను, సాయిబాబా పాల్గొన్నారు.

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలి

హయత్ నగర్, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని.. అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఎప్పటికి మారువ లేమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్ద అంబర్ పేట జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు తోటిరెడ్డి రాం చంద్రారెడ్డి పదవీ విరమణ, వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధి కొసం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఛైర్పర్సన్ స్వప్న, కౌన్సిలర్ పండుగల జయశ్రీ రాజు, పసుల రాజేందర్ పాల్గొన్నారు.

కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాముఖ్యత

కార్పోరేటర్ కొత్త కాపు అరుణ

సైదాబాద్, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

సైదాబాద్ డివిజన్‌లో కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాముఖ్య తను ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని స్టార్ షెల్టర్ అపార్ట్ మెంట్ వాసులతో శుక్రవారం సమావేశమై స్థానిక సమస్యల గురించి చర్చిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాసులు సూచించినట్లుగా ప్యానెల్ బోర్డును మరో చోటుకు మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. శానిటేషన్, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. డివిజన్ వాసులకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ, శానిటేషన్, వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి పరిసరాలలో పారిశుధ్య లోపాలు తలెత్తకుండా చూడాలి

హయత్‌నగర్, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

ప్రభుత్వ అస్పత్రి పరిసరాల్లో పారిశుద్ధ్య లోపాలు తలెత్తకుండా చూడాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన హయత్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ఉమతో కలిసి పరిశీలించారు. హాస్పిటల్‌లో గల మౌనిక వసతుల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమ మాట్లాడుతూ.. వర్షాకాలం కావడంతో హాస్పిటల్ చుట్టూ చెట్లు పెరిగాయని, శానిటేషన్ సిబ్బంది చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించక పోవడంతో హాస్పిటల్ చుట్టూ దుర్వాసన వస్తోందని, దోమల బెడదా ఎక్కువగా ఉందని తెలిపారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్.. సంబంధిత అధికారికి ఫోన్ చేసి పిలిపించి పరిస్థితులను వారికీ వివరిస్తూ.. సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని పారిశుద్ధ్య లోపాలు తలెత్తకుండా చూడాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా హాస్పిటల్ పరిసరాలలో ప్రతిరోజూ శానిటైజ్ చేయాలని ఎంట మాలజీ విభాగ అధికారి రవీందేర్ రెడ్డికి మరియు శానిటేషన్ సూపర్‌వైజర్ రాకేష్‌కు సూచించారు. ఆసుపత్రి పరిసరాల్లో నీరు నిల్వకుండా తగు చర్యలు తీసుకోవాలని సబంధిత సిబ్బందిని ఆదేశించారు.

బండ చెరువులోని డ్రైనేజీ మళ్లింపు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి

నేరేడ్‌మెట్, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని బండ చెరువు ప్రాంతంలో చేపట్టిన డ్రైనేజ్ మళ్లింపు పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పర్యవేక్షించారు. శుక్రవారం బండ చెరువులో ఇరిగేషన్ విభాగానికి చెందిన సిబ్బంది చేపట్టిన డ్రైనేజీ మళ్లింపు,గుర్రపు డెక్క తొలగింపు పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగిందని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. చేపట్టిన పనులను పూర్తిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి ఏఈ పృథ్వి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏ ఈ సత్యలక్ష్మి, సూపర్‌వైజర్లు సాగర్, వెంకటేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సాయి, సురేష్, జగదీశ్ చారి, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సఫిల్‌గూడ చెరువులో గుర్రపు డెక్క తీసివేత పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శ్రావణ్

నేరేడ్‌మెట్, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :

సఫిల్ గూడ చెరువులో దోమలకు నిలయంగా మారిన గుర్రపు డెక్క పూడిక తీర్థ పనులను శరవేగంగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ శ్రావణ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సఫిల్ గూడ చెరువులో చేపట్టిన పూడికతీత పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరిచారు. గుర్రపుట్టక్క తీసివేయడం పనులలో వేగం పెంచాలని వర్క్ ఆర్డర్‌లో ఉన్న మాదిరిగానే హిటాచి మిషన్లతో పనులు చేపట్టాలని కోరారు. ఉన్నతాధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి గుర్రపు డెక్కన్ సమూలంగా తీసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలరాం నగర్ కాలనీవాసులు రాంసింగ్, గోపాల్, మూర్తి, డీఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డాక్టర్ ఎఎస్ రావు నగర్ కన్వీనర్‌గా పర్కిబండ సందీప్

కుషాయిగూడ, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డాక్టర్ ఎఎస్ రావు నగర్ కాప్రా సర్కిల్ కన్వీనర్‌గా పర్కిబండ సందీప్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి కో కన్వీనర్ చల్లా ప్రభాకర్ సమక్షంలో ఆధ్వర్యంలో పెద్దలు బి రాఘవ రెడ్డి, మర్రి మోహన్ రెడ్డి, అంజి రెడ్డి, మల్క రమాదేవి, పుల్లారెడ్డి, ఎ సీతారాం రెడ్డి, కె రమేష్ యాదవ్ మరియు ఇతరులు. మాజీ కన్వీనర్ కిషోర్ రాంసాగర్ పర్కిబండ సందీప్‌కు లేఖ అందజేశారు. అనంతరం పర్కిబండ సందీప్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. వినాయక నిమజ్జన సందర్భంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాప్రా సర్కిల్ గణేష్ ఉత్సవ సమితితో కలసి పలు చర్యలు చేపడుతామని అన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కాప్రా సర్కిల్ కో కన్వీనర్‌గా అవకాశం కల్పించిన భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రెండవసారి కన్వీనర్‌గా రేగళ్ల సతీష్‌రెడ్డి

కుషాయిగూడ, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

శుక్రవారం భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి కాప్రా డివిజన్ సమావేశం నిర్వహించి నూతన డివిజన్ కన్వీనర్‌గా రేగళ్ల సతీష్ రెడ్డిని ఏకగ్రీవంగా నియమిచడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ చల్ల ప్రభాకర్ విచ్చేసి గణేష్ ఉత్సవ సమితి సభ్యులందరికీ సమక్షంలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ సమితి సీనియర్ సభ్యులు మర్రి మోహన్ రెడ్డి, రాఘవరెడ్డి ,కమల్ పంత్, మల్లరెడ్డి,కొప్పుల కుమార్, అమిత్, పవన్,నాగరాజు గుప్తా,శ్రీకాంత్ గౌడ్, సోమనాథ్, శ్రీకాంత్, రాజు వంశరాజు, జ్ఞానేశ్వర్,సురేష్ నాయక్ ఉత్సవ సమితి సభ్యులు వెంకటరెడ్డి, జగ్గారెడ్డి పాల్గొన్నారు. రేగళ్ళ సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో రెండవసారి కన్వీనర్ పదవి ఇచ్చినందుకు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులకు మరియు హిందూ బంధువులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

ఇందిరా నగర్ ట్రంక్ లైన్ పూడిక తొలగింపు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

నాచారం, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

నాచారం డివిజన్‌లో ట్రంక్ లైన్ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారంలో పర్యటించినప్పుడు కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ఇందిరా నగర్ ట్రంక్ లైన్ లోపల నెలకొన్న పూడిక తొలగించడం లేదని దీనివల్ల జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద రాఘ వేంద్రనగర్‌లో చిన్న వర్షానికి నీళ్లు రోడ్లపైకి వస్తున్నాయని ఫిర్యాదు చేశారు.ఇదే విషయమై ఎమ్మెల్యే జలమండలి మరియు ఇంజనీరింగ్ అధికారులను ఇద్దరిలో ఎవరు చేస్తారని అడగ్గా మాది కాదంటే మాది కాదు అంటూ దాటవేస్తే ఆగ్రహించిన ఎమ్మెల్యే ఇద్దరు కలిసి చేయండి అంటూ ఆదేశించడం జరిగింది. జలమండలి మరియు ఇంజనీరింగ్ అధికారులు కలిసి శుక్రవారం జలమండలి గ్రాబర్ మెషిన్ సహాయం తో ఇంజనీరింగ్ అధికారుల సిబ్బంది కలిసి ట్రంక్ లైన్ లోని పూడికను తొలగించే పనులను ప్రారంభించారు. ఈ పనులను కార్పోరేటర్ పర్యవేక్షించడం జరిగింది. మొదటి మ్యాన్ హెూల్ నుండి చివరి మ్యాన్ హెూల్ వరకు ఓపికగా డీప్ క్లీనింగ్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయిజన్ శేకర్, మేకల ముత్యంరెడ్డి, విటల్ యాదవ్,సంజన్న, కట్ట బుచ్చన్న గౌడ్, గియాసుద్దీన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నాచారం, ఆగస్టు30 (ప్రభాతవార్త) :

మల్లాపూర్ డివిజన్‌లో శుక్రవారం వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలసి డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం పైన రెండవ అంతస్థుకు రూ.33 లక్షల రూపాయలతో, దుర్గనగర్ కాలనీలో రూ 60 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు డిఈ రూపా, ఏఈ, స్రవంతి, స్థానిక నాయకులు, వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం పునః ప్రతిష్టాపన

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

పూజలు : ఘనంగా కల్యాణోత్సవం

ఉప్పల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :

ఉప్పల్ ఎన్జిఆర్ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం పునః ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కలావరోహణపురస్సర శివపంచాయతన, శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వరెడ్డి తదితరులు

పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్. భాగ్యలక్ష్మి, పౌండర్ ట్రస్టీ చైర్మన్ కట్టా నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజ కార్యక్రమంలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, కలశప్రతిష్ట, మూలమంత్ర హెూమం, స్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, హరతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణేశ్వర స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సిఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనం, సర్వతోభద్రమండల వాస్తు, నవగ్రహ మండలారాధన, కుంబేరీ పూజ, అవాహిత దేవతా హెూమం, ఉత్తర తంత్రం, మహాకుంభాభిషేకం, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. అనంతరం శ్రీ సీతారామ కల్యాణ మహెూత్సవం, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పౌండర్ ట్రస్టీలు వై.లక్ష్మీనారాయణ, కె.నాగయ్య, కె.నరసింహులు, ఎ. వెంకట్రెడ్డి, ఎం. అంజయ్య తెలిపారు. ఆలయ అర్చకులు గంభీపురం రవీంద్రశర్మ, జోషి సంతోష్కుమార్ శర్మ, పలువురు పార్టీ నేతలు, భక్తులు పాల్గొన్నారు.